ప్రజాశక్తి

శనివారం 9 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ప్రభుత్వం మారినా పక్కదారే!

- యథేచ్ఛగా రేషన్ బియ్యం ఎగుమతి
- గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్రకు తరలింపు
- బియ్యం ఇవ్వకుండా డబ్బులిస్తున్న వాహనదారులు
- మొక్కుబడి తనిఖీలతో మమ అనిపిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ బియ్యం యథేచ్ఛగా దారిమళ్లుతున్నాయి. జిల్లా నుంచి గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడుకు భారీగా తరలిపోతున్నాయి. ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఉచితంగా బియ్యం అందిస్తోంది. గతంలో కిలో రూపాయికి ఇచ్చే వారు. కరోనా తరువాత బియ్యం ఉచితంగా ఇస్తున్నారు. బియ్యం సరఫరాకు సంబంధించి చౌకడిపోలను కొనసాగిస్తూ ఇంటింటికి రేషన్ పేరుతో ఎమ్‌డియు వాహనదారుల నుంచి కార్డు దారులకు బియ్యం అందించే పథకానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డీలర్లుకు కమీషన్ చెలిస్తూనే వాహనదారులకు నెలకు రూ.21 వేలు చెల్లిస్తున్నారు. ఒకే పథకానికి రెండు చెల్లింపులు జరుగుతున్నాయి. అయినా బియ్యం వినియోగదారులకు చేరడం లేదు. వినియోగదారుల వద్ద భయోమెట్రిక్ తీసుకుని తరువాత కిలోకు రూ.8 నుంచి రూ.12 వరకు చెల్లిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రూ.15 వరకు చెల్లిస్తున్నారు. వాహనదారులు తమ పరిధిలో ఉన్న కార్డులకు దాదాపు 100 టన్నులు సరఫరా చేయాల్సిఉంటే కేవలం ఐదారు బస్తాలు తీసుకువచ్చి సొమ్ములు ఇచ్చేసి బియ్యం ఇచ్చినట్టుగా వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ విధంగా అక్రమాలు జరుగుతున్నాయని జిల్లా ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిసినా చర్యలు లేవు. మొక్కుబడి తనిఖీలు, ప్రకటనలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు.

వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. అప్పట్లో 2లో

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలం ఐదవ మైలు వైన్స్ షాప్ వెనుక ఉన్న గోదాములో 1075 బస్తాలు రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు గుర్తించారు. రేషన్ బియ్యాన్ని తాజ్ మహల్ ప్యాకింగ్‌తో ఉన్న గోతలలో ఒక్కొక్క గోతానికి 26 కిలోల చొప్పున ప్యాకింగ్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ బియ్యం గుంటూరుకు చెందిన చిలక ప్రసన్న కుమార్‌వని డిఎస్ఒ కోమలిపద్మ తెలిపారు.

ప్రజాపోరు ప్రచార యాత్ర ప్రారంభించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

ప్రజాపోరు యాత్రలో సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

నాగులపాడు మార్కెట్ యార్డులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో ఎరువుల కొరత నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు ప్రచార యాత్రను మండల కేంద్రమైన పెదనందిపాడులో ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గతం కంటే పత్తిసాగు పెరిగిందని, ప్రభుత్వం మద్దతు ధర రూ.7,521 ప్రకటించినా ఈ ప్రాంతంలో ప్రైవేటు వ్యాపారులు రూ.5,000కు మించి కొనడం లేదని చెప్పారు. అందుకే కొనుగోలు కేంద్రాన్ని సత్వరం ప్రారంభించాలన్నారు. రబీ సీజన్లో యూరియా, డిఎపి వంటి ఎరువులు సొసైటీల్లో అందుబాటులో లేవని, వెంటనే సరఫరా చేయాలని కోరారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడానికి నిధులను వెంటనే కేటాయించి పనులు పూర్తి చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్ ధరలు పెరిగాయని, మరోవైపు ప్రజలకు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను కార్పొరేట్లకు కారుచౌకగా ధారాదత్తం చేస్తోందన్నారు. మహిళలు, బాలికలపై లైంగిక దాడులు దేశంతోపాటు రాష్ట్రంలోనూ ఎక్కువయ్యాయని 2లో

మాట్లాడుతున్న మంత్రి

పదిలో ప్రథమంలో నిలపాలి

హెచ్‌ఎంల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు

రాబోయే పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచటానికి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి హెచ్‌ఎంలతో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులపై రకరకాల ప్రభావాలు ఉంటాయని, వాటిని అధిగమించి మంచి మార్కులు తెచ్చుకునేలా కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మారిన సిలబస్, ఇంగ్లీషు మీడియం నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. జిల్లా పరిషత్ నుండి స్టడీ మెటీరియల్, అల్పాహారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. స్టడీ అవర్స్ మరింత పద్బందీగా నిర్వహించి ఉత్తీర్ణత పెంచాలని సూచించారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ రాబోయే నాలుగు నెలలు పక్కా ప్రణాళికలో ముందుకు సాగాలన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ పేద పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిఇఒ సి.వి. రేణుక మాట్లాడుతూ జిల్లాలో 31,290 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారన్నారు. గత సంవత్సరం 88.14 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఈ ఏడాది ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి సిద్ధం చేయాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సోమవారం నుండి సాయంత్రం రెండు గంటల పాటు టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు నసీర్, గళ్లా మాధవి, తదితరులు ప్రసంగించి పలు సూచనలు చేశారు.

నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

విజ్ఞాన్స్‌లో యూత్ ఫెస్ట్ పోటీలు 8లో

9, 10 తేదీల్లో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ సమ్మరి రివిజన్-2025లో భాగంగా నవంబర్ 9, 10 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఒలు) వారి పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి క్లెయిమ్స్ స్వీకరిస్తారని, 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వారు, ఇప్పటివరకు ఓటు లేని వారు ఓటు నమోదుకు ఫారం-6 అప్లికేషన్లను బూత్ లెవల్ అధికారులకు అందజేయొచ్చని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలను కూడా ఫారం -7 ద్వారా ఇవ్వవచ్చని తెలిపారు. ఓటు వివరాలు తప్పుగా నమోదైనవారు ఫారం-8 (కరెక్షన్స్) ఫారాలను బూత్ లెవల్ అధికారులకు అందించాలని, ఆన్‌లైన్ వెబ్‌సైట్ ceoandhra.nic.in లో కూడా ఫారం 6, 7, 8 లను ధాఖలు చేసుకొనవచ్చని తెలిపారు.

వరుస చోరీల్లో ఇద్దరు అరెస్టు

రూ.10 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి ఎర్రబాలెం, నవులూరు గ్రామాల్లో వరుస దొంగతనాలు కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు వివరాలను మంగళగిరి రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం వెల్లడించారు. వరుస చోరీలపై ఫిర్యాదుల నేపథ్యంలో రూరల్ పోలీసులు దర్యాప్తు చేయగా పలు ఇళ్లల్లో ఇంటి తాళాలు గుణపాలతో పగలగొట్టి డబ్బు, బంగారం, వెండి వస్తువులు దొంగలించినట్లు సిసి కెమెరాల ద్వారా గుర్తించినట్లు తెలిపారు. తోట శివకుమార్, అతనికి సహకరించిన ఇమిడి నాగేశ్వరావును అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.10 లక్షల ఆభరణాలు, ద్విచక్ర వాహనంతోపాటు చోరీలకు ఉపయోగించిన నాలుగు ఇనప రాడ్లు, ఒక స్క్రూ డ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రికవరీ చేసిన వాటిల్లో 90 గ్రాముల బంగారపు వస్తువులు, 2.5 కిలోల వెండి వస్తువులు, రెండు గోల్డ్ కవరింగ్ చేతి వాచీలు ఉన్నాయని వివరించారు. చోరుల అరెస్టు కోసం రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ 2లో

వరుస చోరీల్లో ఇద్దరు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి చాకచక్యంగా పట్టుకున్నారన్నారు. పట్టుబడ్డ ఇద్దరిపై రాష్ట్రంలో సుమారుగా 150 పైగా కేసులున్నాయని, కొన్ని రోజుల క్రితం జైలు నుండి విడుదలై నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టుబడ్డ వారిని కోర్టులో హాజరుపరుస్తామన్నారు. వీరి అరెస్టులో ప్రతిభ చూపిన రూరల్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌తోపాటు కానిస్టేబుల్ డి.శ్యామ్‌కు రివార్డులను అందజేశారు. ప్రజలు ఊర్లకు, ఫంక్షన్లకు వెళ్లేప్పుడు ఇంటి చుట్టుపక్కల వారికి తెలియజేయాలని, ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. వ్యాపార సముదాయాల వద్ద, గ్రామ కూడలిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానస్పదంగా తిరిగేవారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వం మారినా పక్కదారే!

(మొదటి పేజీ తరువాయి)

వైసిపి ప్రజా ప్రతినిధులకు ముడుపులు ఇస్తే ఇప్పుడు టిడిపి ప్రజా ప్రతినిధులు లేదా వారి అనుచరులకు ముడుపులు ఇస్తున్నామని రేషన్ అక్రమార్కులు చెబుతున్నారు. అక్రమాలు నిరోధిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీల నాయకులు మరింత రెట్టింపు ఉత్సాహంతో వీటిని ప్రోత్సహిస్తుందనే విమర్శలు లేకపోలేదు. తినడానికి వీల్లేని బియ్యం ఇవ్వడం వల్ల వీటిని తిరిగి వాహనదారులకు ఇవ్వవలసి వస్తుందని వినియోగదారులు వాపోతున్నారు.

గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం కలిపి సాధారణ బియ్యం విక్రయిస్తున్నారు. ధర మాత్రం కిలో రూ.60 నుంచి రూ.70 వరకు తీసుకుంటున్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో వెయ్యి టన్నుల రేషన్ బియ్యం వివిధ రైసు మిల్లులలో పట్టుబడ్డాయి. రెండు జిల్లాల పరిధిలో 8 రైసు మిల్లులలో రేషన్ ఉండటాన్ని మంత్రి స్వయంగా గుర్తించి పట్టుకున్నారు. రెండు జిల్లాల పరిధిలో ఎనిమిది మిల్లులను తనిఖీ చేయగా దాదాపు వెయ్యి టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అంతేగాక ఈ ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాయని కూడా మంత్రి గుర్తించారు. గుంటూరు కేంద్రంగా రేషన్ మాఫియా కాకినాడ, కృష్ణపట్నం పోర్టులకు రేషన్ బియ్యం తరలిస్తోంది. ప్రత్తిపాడు నుంచి మహరాష్ట్రకు రేషన్ బియ్యం ఎగుమతి అవుతున్నట్టు గుర్తించారు. డెల్టా ప్రాంతం నుంచి ఒక మాఫియా గుజరాత్‌కు, పల్నాడు ప్రాంతం నుంచి తమిళనాడుకు పంపుతున్నారు. ఇతర రాష్ట్రాల వారు మన ప్రాంతం నుంచి కిలోరూ.30కి కొనుగోలు చేసి వారు ఈ బియ్యాన్ని ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నారు.

34 మంది వాగ్దేవి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండే విద్యార్థులకు ప్లేస్ మెంట్ సెల్ ద్వార క్యాంపస్ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ పోగ్రామ్ లో శిక్షణ ఇస్తున్నామని వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు అన్నారు. హైదరాబాద్‌కు చెందిన బహుళజాతి కంపెనీ ఐసిఐసిఐ తమ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 34 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.2.50 లక్షల నుండి రూ.3.20 లక్షల వార్షిక వేతనం ఉంటుందని, డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో చేరతారని చెప్పారు. తమ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారిలో 119 మంది విద్యార్థులు బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. డిగ్రీ ఫైనల్ ఇయర్‌లో ఇంటర్న్‌షిప్ కోసం బ్యాంకు జోన్ హైదరాబాద్ వారు 76 మంది విద్యార్థులను ఎంపిక చేశారని, నెలకు రూ.12 వేలు చెల్లిస్తారని, డిగ్రీ పూర్తయిన తరువాత పర్మినెంట్ ఉద్యోగులుగా రూ.3 లక్షల వార్షిక వేతనం ఉద్యోగాలు కల్పిస్తారని వివరించారు. ఇలాంటి ఇంటర్న్ షిప్ లలో పల్నాడు జిల్లాలోనే ప్రప్రథమంగా తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షణీయమన్నారు. ఎంపికైన వారిని డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, ప్రిన్సిపాల్ కాపలవాయి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వెలిబుచ్చారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. సర్దుబాటు చార్జీల పేరుతో రూ.6,072 కోట్ల భారాన్ని ప్రజల మీద వేయడం దారుణమన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకుండా నియంత్రించాలన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం మానుకోవాలన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వడంతోపాటు ఇళ్లు నిర్మించాలన్నారు. రోడ్లు, డ్రెయినేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని, వెంటనే బాగు చేయాలని కోరారు. వ్యవసాయ అభివృద్ధికి కీలకమైన పంట కాల్వల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. స్కీము వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ఈ అంశాలపై 15న మండల, జిల్లా కేంద్రాల్లో సిపిఎం చేపట్టే నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా తొలుత పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో ప్రజాపోరు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, నాయకులు కె.వెంకటశివరావు, జె.రామారావు, ఎం.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు, కె.వెంకట సుబ్బారావు, ఎన్.రాజేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సిపిఎం ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో ప్రచారం చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, తెనాలి ప్రాంతీయ కమిటి కార్యదర్శి కె.బాబూప్రసాద్, సీనియర్ నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, పి.జోనేష్, కె.రవికుమార్, ఎన్.రాజ్యలక్ష్మి, మున్ని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

భారీగా పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద 14న జరిగే ధర్నాకు ప్రజలు

తరలిరావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కె.కరుణాకరరావు కోరారు. ప్రజాపోరు జయప్రదం కోసం పట్టణంలోని కృష్ణవేణి నగర్, బొగ్గులు, బ్రహ్మానందపురం, ఎర్రగడ్డ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారు. ప్రజా సమస్యలను విస్మరించిన అధికార, ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్‌కె.బాష, సత్యం, గాయత్రి, ఎమ్మెల నరసింహారావు, ఎన్.దుర్గారావు, వి.శాస్త్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

ప్రజా సమస్యలపై తహశీల్దార్ కల్యాణికి సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ మాట్లాడారు. మస్తాన్‌వలి, ఎస్కే బుజ్జి పాల్గొన్నారు.

రాత్రంతా డ్యూటీ.. సాయంత్రానికి మృతి..

గుండెపోటుకు గురై మరణించిన చిలకలూరిపేట సివిల్ సప్లయిూస్ డిటి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా చిలకలూరిపేట పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ యడ్ల లక్ష్మణరావు (55) ఆకస్మికంగా మరణించారు. రైసు మిల్లుల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో పల్నాడు జిల్లాలోని సివిల్ సప్లయిూస్ డిటిలతోపాటు లక్ష్మణరావు కూడా పాల్గొన్నారు. రాత్రంతా అక్కడే ఉండి బియ్యాన్ని కాటాలు వేయించారు. శుక్రవారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా ఆయాసం వచ్చి కుప్పకూలిపోయారు. ఇది గమనించిన తహశీల్దార్ అంబులెన్స్ ద్వారా సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. భౌతికకాయాన్ని ఆర్‌డిఒ రమాకాంతరెడ్డి, తహసిల్దార్ చక్రవర్తి లక్ష్మణరావు సందర్శించారు. లక్ష్మణరావు గతంలో తెనాలి డివిజన్ వేమూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గాను తెనాలి ఆర్డీఓ కార్యాలయంలో డీటిగా పనిచేశారు. పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత వినుకొండ సిఎస్ డిటీగా పనిచేస్తూ చిలకలూరిపేటకు బదిలీ అయ్యారు. ఆయనకు భార్య చైతన్య లక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలున్నారు. లక్ష్మణరావు మరణ వార్త విన్న తోటి ఉద్యోగులు చిలకలూరిపేట నుండి సత్తెనపల్లి వచ్చి నివాళులర్పించారు. భౌతికకాయాన్ని సొంతూరైన తెనాలికి తరలించారు.

పల్నాడుకే మణిహారం కానున్న శ్రీ భవిష్య జూనియర్ కళాశాల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న విద్యా సంవత్సరం నుండి నరసరావుపేటలో శ్రీభవిష్య ఎడ్యుకేషన్ అకాడమీ, టైనీటాట్స్ స్కూల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించనున్న శ్రీభవిష్య జూనియర్ కళాశాల విద్యా రంగంలో పల్నాడు జిల్లాకే మణిహారంగా నిలుపుతామని నరసరావుపేట టైనీటాట్స్ స్కూల్స్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శ్రీ భవిష్య జూనియర్ కళాశాల బ్రోచర్‌ను ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నరసరావుపేటలోని ఎన్‌జిఒ కాలనీలోని స్కూల్‌లో శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా రంగంలో విశేష అనుభవంతో విప్లవత్మాక మార్పులు తెస్తూ పల్నాడులో విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్నారని అభినందించారు. టైనీటాట్స్ స్కూల్ ఆధ్వర్యంలో నరసరావుపేటలో శ్రీభవిష్య జూనియర్ కళాశాల ఏర్పాటు అభినందనీయమన్నారు. పాతూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని లక్ష్య సాధనకు శ్రమించాలని, దీనికై విద్యార్థులకు ఉన్నత బాటలు వేస్తామని చెప్పారు. విద్యార్థులు మక్కువ ఉన్న రంగంలో రాణించాలని సూచించారు. అత్యంత నాణ్యత ప్రమాణాలు, అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన తమ విద్యా సంస్థల లక్ష్యమన్నారు. శ్రీభవిష్య జూనియర్ కళాశాల విజయవాడ, విశాఖపట్టణం వంటి పట్టణాల్లో పేరుగాంచిన సంస్థ అన్నారు. కార్యక్రమంలో ఎంఎఎం కళాశాల చైర్మన్ ఎం.రామ శేషగిరిరావు, టైనీటాట్స్ డైరెక్టర్లు కరణం కొండలరావు, పాతురి కోటేశ్వరమ్మ, కృష్ణవేణి, ఎస్.వి.ఆర్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ యనమదల వెంకటరామయ్య, వీరవల్లి శ్రీనివాసరావు, నలబోలు శ్రీకాంత్, కపలవాయి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో మహిళల కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్థాయిలో మహిళా కబడ్డీ పోటీలు ఈనెల 12, 13 తేదీల్లో తమ కాలేజీ మైదానంలో నిర్వహిస్తామని కృష్ణవేణి డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ పరిధిలోని కళాశాలలు పోటీల్లో పాల్గొంటాయని, పాల్గొనే జట్లు ఈ నెల 11వ తేదీ లోగా నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆదిబాబును, ఫోన్ 9985373066కు సంప్రదించాలని సూచించారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేసు శ్రీనివాసరావు, కార్యదర్శిగా మురళి మెడికల్స్ అధినేత మోహన్, కోశాధికారిగా ప్రవీణ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం టిడిపి కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును కలిసింది. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యత కలిగిన ఔషధాలు విక్రయించాలని నాణ్యత, గుర్తింపు లేని ఔషధ క్రయ విక్రయాలు నిలిపివేయాలని ఎమ్మెల్యే సూచించారు. అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలన్నారు. అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా సాంబశివరావు, కార్యదర్శి పచ్చిపులుసు సతీష్‌కుమార్, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కొత్తమాసు మెహర్‌బాబు, అసోసియేషన్ నాయకులు ప్రవళిక సత్యం, వేణుమాధవ్, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు కుమార్, టిడిపి కార్యాలయం ఇన్‌ఛార్జి తాళ్లూరు సత్యనారాయణ, నరసరావుపేట పట్టణ క్యాటరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కాకుమాను సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల పాండు శుభాకాంక్షలు తెలిపారు.

వాహన చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్లో శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. నరసరావుపేట పట్టణం చిలకలూరిపేట రోడ్డులోని బైపాస్ రోడ్డు వద్ద దొంగిలించిన వాహనాలను విక్రయిస్తున్న ముల్లా మస్తాన్, షేక్ ఖాజాజిలాని, ముస్తఫా వద్ద నుండి రూ.15.70 లక్షలు విలువ చేసే 29 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటిని అమ్మడానికి ప్రయత్నించిన క్రమంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు వారిని అరెస్టు చేసి, వాహనాలను రికవరీ చేసినట్లు చెప్పారు. ఈ వాహన యజమానుల వివరాలు తెలుసుకొని వారికి అందజేస్తామన్నారు. ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సిఐ రామకృష్ణ, ఎస్సైలు సిహెచ్.కిషోర్, కె.లేఖ ప్రియాంక, సిబ్బందిని అభినందించారు. గంజాయి, మెడికల్ మాఫియా, పాలలో కల్తీ, ఎరువుల రసాయనాల్లో కల్తీలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

18న పోస్టల్ జీవిత బీమా ఏజెంట్ల నియామకానికి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పోస్టల్ డివిజన్ పరిధిలో జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం కోసం కమిషన్ ప్రాతిపదికన బీమా ఏజెంట్లుగా పనిచేయటానికి టెన్త్/ఇంటర్ అర్హత ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తపాలా శాఖ గుంటూరు డివిజన్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు గుంటూరు చంద్రమౌళీ నగర్ పోస్టాఫీసు ప్రాంగణంలో ఉన్న పోస్టల్ సూపరింటెండెంట్ ఆఫీసులో ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. నియమితులైన అభ్యర్థులు రూ.5వేలు సెక్యూరిటీ డిపాజిట్‌గా నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ రూపంలో పూచికత్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ డిపాజిట్ ఏజెన్సీ రద్దు చేసుకున్న సమయంలో జాతీయ పొదుపు పథకం వడ్డీ రేటుతో సహా చెల్లించటం జరుగుతుందని, వివరాలకు 0863-2255978, 0863-2255078 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు : లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం వారు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చేయదగిన దానాలలో విలువైనది రక్తదానమని చెప్పారు. రక్తదానం వల్ల ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సృష్టిలో దేనినైనా సృష్టించగలిగినా, రక్తాన్ని మాత్రం సృష్టించలేమన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. శ్రీవెల్ఫేర్ సొసైటీ బ్లడ్ సెంటర్, హెచ్‌డిఎఫ్‌సి నర్సరావుపేట సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.తిరుపతినాయుడు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ప్రపంచ మధుమేహం నిరోధక మాసం సందర్భంగా ప్రతి ఆదివారం ఒక స్పెషలిస్టుతో ఉచిత వైద్య శిబిరాలు, శాస్త్రి య అవగాహన సభలలో భాగంగా ఆదివారం మధుమేహ బాధితులలో పాదాల పరిరక్షణ- సమస్యలపై శాస్త్రీయ అవగాహన సభ, ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సేవకుమార్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరు రమేష్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 2/1 బ్రాడీపేట లో గల ఎస్. హెచ్. ఓ. బిల్డింగులో నిర్వహించే ఈ వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభలో ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డాక్టర్ కె. రామలింగేశ్వరరావు పాల్గొంటారన్నారు.

జనరల్ నోటీసు

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE : TENALI
CREDITOR I.P. NO. 26/2024

Between:
Dasari Siva Sankara Rao
S/o Appa Rao, Tenali ... Petitioner
And
To,
R1 : Thota lakshmaiah S/o Basavaiah, Chavali Village,
R2 : Vadde Yanadi Rao, S/o Subba Rao, Chavali Village .... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 18-11-2024 వతేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 18-11-2024

సనక మారుతీ ప్రసాద్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 99854 53083.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY SMALL CAUSES COURT HYDRABAD, AT : CITY CIVIL COURT
M.V.O.P.No. 969 OF 2021

BETWEEN:
Smt.J.Laxmamma & others ...PETITIONERS
AND
Ravi Kanth Boyapati & others ...RESPONDENTS

To
R-1
Ravi kanth Boyapati, S/o Venkat Rao Boyapati, Owner of the car bearing no.AP 07 DE 5989, R/o.D.No.4-50, velpuru, Savalyapuram, Guntur-District, Andhra Pradesh.

NOTICE

Please take notice that, the above Petitioners filed MVOP against you and another for compensation amount, under motor vehicle act praying that, this hon'ble court to directing the petitioners to send the summons to you and another respondent, both of you not received the summons, Hence this Hon'ble Court is directed to the Petitioners Publishing the notice in daily newspaper PRAJA SAKTHI daily newspaper, As per the direction, the petitioners publishing Notice for your appearance and reply and the same was posted 21-11-2024 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence Hence, this Notice.

[BY ORDER OF THE COURT]

Sd/- N.PANDAIAH
Advocate,
2-2-1165/C, Flat No.102,
Sree Durga Residency, Tilak Nagar,
Nallakunta, Hyderabad-500 044.
Phone: 9573092033

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 46/2020

చెన్నుపాటి కామాక్షమ్మ మరికొందరు .. వాదులు
V/s
పాలేరు శ్రీరామకృష్ణ మరికొందరు...... ప్రతివాదులు
D3) రేమాల నాగరాజ కుమారి W/o రత్నబాబు, ప్లాట్ నెంబర్ 605. క్రిస్టల్ అపార్ట్మెంట్స్, చినకాకాని (గ్రామం), గుంటూరు (జిల్లా).

పై నంబరు దావాని వాదులు స్వాధీనము చేయమని డిక్లరేషన్ ను కోరుచూ దావాని దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 26-11-2024 న ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారు ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో దావాని మీ పరోక్షముగా తీర్మానింపబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో//

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి.

ప్రకటన

నా క్లైయింటు అయిన గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి గ్రామ కాపురస్తురాలు (లేటు) సన్నిగళ్ళ సుబ్బారావు గారి భార్య సన్నిగళ్ళ కిరణ్మయి గారి ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా , నా క్లయింటు భర్త గారైన (లేటు) సన్నిగళ్ళ సుబ్బారావు దగ్గర విజయవాడ, అజిత్‌నగర్‌లో కొనుగోలు చేసిన చ.గ. 72 లు దస్తావేజు నెంబరు 9926/2015 ను తీసుకొని వడ్లమూడి సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా ది. 28-10-2024వ తేదీన మార్గమధ్యలో జారి పోయినది. చుట్టుప్రక్కల వారిని, దారిలో వెళ్లిన వారిని అడిగినను దొరకలేదు అని చెప్పినారు. సదరు దస్తావేజు కొరకు నేను వెతికినప్పటికీ, ఇప్పటివరకు దొరకలేదు. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరు. అట్లు గాక ఈ దస్తావేజును ఏదైనా అన్యాక్రాంతములు చేసిన యెడల అవి చెల్లనేరవు. నా క్లైంట్ మీపై తీసుకొను చట్టపరమైన సివిల్ / క్రిమినల్ చర్యలకు బాధ్యులు.

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు,
అడ్వకేట్-నోటరీ, చేబ్రోలు.
ఫోన్ నెం : 9985037928 ,9063943445.

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P 9/2022 IN O.S. NO. 114/2015

Between:
Gattipalli Bala Raju S/o Sambasiva Rao, Athota Village .... DHR
AND
Gummadi Daveedu S/o samuel, Davuluru Village .... JDR

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్ యొక్క స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 28-11-2024 వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur Registration District, Kollipara Sub Dist. Davuluru Village Panchayat, Davuluru Village in D.No. 322/1 an extent of Ac. 0-25 cents out of Ac. 0.90 in D.No. 322/2 an extent of Ac. 0-03 cents out of Ac. 0-18, in D.No. 322/3 ane xtent of Ac. -0-18 cents, Pura in D.no. 322/D an extent of Ac. 0.16 cents comprising in a single and contiguous plot bounded by :
East : Joint Panta Kaluva
South : Joint Panta Kaluva
West : Land of Kancharla Prabhudas
North : Land of Gummadi Prabhudas S/o Samuyelu
with in the above boundaries an extent of 0-62 cents or Hc. 0.251 of land.
DHR Value : Rs. 12,00,000/-
EP Warrent amount : Rs. 11,14,882/-
Sale Date : 28-11-2024
Further Hg : 5-12-2024

నోట్ : ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని జెడిఆర్ అయిన జి.దావీదు డిహెచ్‌ఆర్ అయిన జి.బాలరాజుకు డాక్యుమెంట్ నెం. 1122/2008 రిజిష్టరు తనఖా చేసియున్నారు. సదరు తనఖాకు లోబడి వేలంపాట జరగవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

బి.విజయకుమార్,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేటు, తెనాలి.
సెల్ : 9010201029

మహారాజశ్రీ గౌరవ అడిషినల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు :: నరసరావుపేట
ఐ.పి.నెం.2/2024

బిట్వీన్
బాపనపల్లి రామలింగేశ్వరరావు .....పిటీషనర్
వర్సెస్
టు
R10) కనమర్లపూడి నాగేశ్వరరావు, తండ్రి లక్ష్మయ్య, డోర్ నెం. 3-39, వీధి నెం. 100, ఆవుల సత్రం వెనుక, సింధూ స్కూలు దగ్గర, యేనుగుల బజారు, నరనరావుపేట-522 601, వల్నాడు జిల్లా,
.... 10వ రెస్పాండెంటు

పైన తెలిపిన కేసును పిటీషనరు మీరు మరికొందరిపై దాఖలుచేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా నోటీసు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.05-12-2024కు వాయిదా వేసివున్నారు. కనుక పైన తెల్పిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు కేసును మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

చిలకలూరిపేట
తేది:09-11-2024

ఇట్లు,
నక్కా రమేష్ బాబు,
శ్రీమతి కోటేశ్వరమ్మ,
పిటీషనరు తరపు న్యాయవాదులు,
చిలకలూరిపేట
సెల్ నెం.9848850512, 9441276128

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు, నరసరావుపేట
HMOP NO. 169/2024

Between:
మద్దిగుంట రోజా .... పిటీషనర్
వర్సెస్
మద్దిగుంట బాలకృష్ణ .... రెస్పాండెంట్
టు,
మద్దిగుంట బాలకృష్ణ, వయస్సు 35 సం॥లు, తండ్రి నాగేశ్వరరావు, నివాసం: డోర్ నెం. 6-265, అడిగొప్పల గ్రామం, దుర్గి మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరులోని పిటీషనరు, రెస్పాండెంటు అయిన మీపై విడాకులు తీసుకొను నిమిత్తం కేసు దాఖలు పర్చగా సదరు పై HMOP లో ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొన లేనందున శ్రీ కోర్టువారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం ఉత్తర్వులు జారీ చేసినందున ది. 6-12-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారిఎదుట స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు చట్ట ప్రకారం తీర్మానం చేయబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 6-12-2024
నరసరావుపేట.
ది.9-11-2024

కొల్లిపల్లి భానుతేజ,
కొల్లిపల్లి కిరణ్‌తేజ
పిటీషనరు తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడుజిల్లా.
సెల్ నెం. 9885047505

జనరల్ నోటీసు

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE : TENALI
I.P. NO. 34/2024

Between:
Puppala Veeranjaneyulu S/o Sambaiah, Burripalem Village ... Petitioner
And
1. Chukka Naganjaneyulu, S/o Rama Koteswara Rao
2. Chukka Nagamma, W/o Rama Koteswara Rao
3. Paruchuri Sambaiah S/o Yasoda Rao
4. Paruchuri Veereshu
5. Paruchuri Vijayalakshmi W/o Anjaiah
6. Neeli Srinivasa Rao S/o Krishnaiah
7. Paruchuri Venkateswara Rao S/o Subba Rao
8. Narravula Nirmala Devi
9. Chandu Anjaneyulu S/o Ankama Rao
10. chandu Srinivasa Rao S/o Anjaneyulu

All are R/o Burripalem Village, Tenali Mandal ... Respondents

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 27-11-2024 వతేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 27-11-2024

సనక మారుతీ ప్రసాద్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 99854 53083.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, యిప్పటం గ్రామ పంచాయితీ, డోర్ నెం. 1-8/ఏ కాపురస్తుడు జెముడుగాని వెంకట స్వామిగారి కుమారుడు సాయి పరమేష్ (ఆధార్ నెం.2512 1492 4258) తనకు గల మంగళగిరి మండలము, ఆత్మకూరు గ్రామ పాత సర్వే నెం.356/1, ప్రస్తుత సర్వే నెం.356/3ఏ, య.0-48 1/2 సెంట్లు భూమి తాలూకు ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం. 379/1983, యస్.ఆర్.ఒ. మంగళగిరి, జిరాక్సు నిమిత్తం ది.07-11-2024న ఉదయం 11 గంటలకు ఆత్మకూరు గ్రామ పంచాయితీ సెంటర్ నందుగల జిరాక్సు షాపు నందు తన తాలుకు దస్తావేజులుగల కవరును తీసుకొని జిరాక్సు కాపీలు తీయించుకొనుటకు వెళ్ళగా తన దస్తావేజుల కవరు నుండి తన ఆస్థితాలూకు ఒరిజినల్ విక్రయ ద.నెం.379/1983 జారిపోయినది, సదరు దస్తావేజు నిమిత్తం ఎంత వెతికినను కనపడలేదు. ఎవరికైనా దొరికినచో నాకుగాని, మంగళగిరి రూరల్ పోలీసువారికిగాని అందజేయ వలెను. తగు పారితోషికము ఇవ్వబడును.

మంగళగిరి,
ది.08-11-2024

ఇట్లు
వాకా రామగోపాల్ గౌడ్,
న్యాయవాది,
డోర్ నెం.1-443, కొత్తపేట,
మంగళగిరి, సెల్ నెం: 9848116475

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం, బస్టాండ్ వెనుక వైపు R/D No:22-21-38/1 నివాసిని అయిన జంగం కిరణ్మయి D/o జంగం సూర్యారావు అను నేను ది. 20-10-2024న నరసరావుపేట నుండి హైదరాబాద్ వెళ్లేందుకు బస్టాండ్ దగ్గర బస్ వేచి ఉన్న సమయంలో 10వ తరగతి సర్టిఫికెట్ రోల్ నెం. 1414113069, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ రోల్ నెం. 160623324, మరియు బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ రిజిష్టర్ నెం. Y16ME847 గా గల ఒరిజినల్ సర్టిఫికెట్ ఉన్నబ్యాగ్ పోయిందని బస్ ఎక్కిన తర్వాత తెలుసుకున్నాను. వెంటనే కుటుంబ సభ్యులు బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఎంత వెదికినను దొరకలేదు.సదరు సర్టిఫికెట్లు ఉన్న బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌లో లేదా సెల్ నెం.8374731677 నందు సంప్రదించగలరు.

NOTICE
IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: TENALI
I.P.NO.11/2022

Between:
Minnakanti Srinivasa Rao & Another .... Petitioners
And
Nallapati Venkatesh and Others .... Respondents

To,
R-24: Macherla Ramu, Nandulapet, Tenali (Town& Md),Guntur Dt.
R-25: Bollineni Siva Kumar,Opp. to Banku Tea Stall, Chenchupet, Tenali(Town& Md) Guntur Dist.

పై నెంబరు ఐ.పి.ని పిటీషనర్లు ఇన్‌సాల్వెంట్ డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషనులో 24 & 25వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 26-11-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:26-11-2024

చిట్టా విజయభాస్కరరెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
సత్తెనపల్లి,
పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. 86/2023 IN O.S. 54/2021

Between:
Devireddy Venkateswara Rao .... పిటీషనర్ / వాది
ఎదిరి
Devireddy Udaya Lakshmi and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
R2 : Devireddy Kameshwara Rao, S/o Late Siva Sankara Rao @ Sankara Rao, near Gandhi Statue, Jagarlamudi Village, Tenali Mandal.

పై నెంబరులో పిటీషనరు మీపై సదరు కోర్టులో ఫైనల్ డిక్రీ నిమిత్తం I.A. 86/2023 పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం 19-11-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 19-11-2024

సనక మారుతీ ప్రసాద్,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 99854 53083.

మిల్లుల్లో రేషన్ అక్రమ నిల్వలు 1970 క్వింటాళ్లు

కాటాలు వేసి నిర్ధారించిన అధికారులు - గోదాముకు తరలింపు - క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రైస్ మిల్లుల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీల నేపథ్యంలో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు రెండు రైస్ మిల్లులలో 1970 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు నిర్ధారించారు. మంత్రి గురువారం రాత్రి సత్తెనపల్లి పట్టణం అచ్చంపేట రోడ్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర రైస్‌మిల్, సత్తెనపల్లి మండలం కొమెరపూడిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రైస్‌మిల్లులో తనిఖీలు చేసి రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆర్‌డిఒ జివి రమా కాంతరెడ్డి, తహశీల్దార్ చక్రవర్తి సమక్షంలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు రెండు మిల్లుల్లోని రేషన్ బియ్యాన్ని తూకం వేయించారు. అచ్చంపేట రోడ్డు మిల్లులో 780 క్వింటాళ్లు, కొమెరపూడి మిల్లులో 1190 క్వింటాళ్లు, మొత్తం 1970 క్వింటాళ్లుగా నిర్ధారించారు. ఈ బియ్యాన్ని సత్తెనపల్లి పట్టణంలోని 18వవార్డు గచ్చుబావి సెంటర్లోని గుండా పూర్ణచంద్రరావు గోదాముకు తరలించి మిల్లు నిర్వాహకుడు దివ్వెల మౌనీష్‌పై 6ఎ కేసు తోపాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

కొమెరపూడి రైస్ మిల్లులో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ, తహశీల్దార్

ఫుట్ బాల్ ఆడుతున్న క్రీడాకారులు... క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ (ఇన్‌సెట్)

సత్తెనపల్లిలో ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

చదువుతో పాటు క్రీడల్లో రాణించి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి శరభయ్య హైస్కూల్ మైదానంలో 68వ స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రగతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలకు ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించడం ద్వారా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడలు మానసిక ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని చెప్పారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రీడాకారులు నుండి క్రీడా వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. రాజుపాలెం కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే కొద్దిసేపు ఫుట్‌బాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పోటీల్లో 13 జిల్లాల నుండి 520 మంది బాల బాలికలు పాల్గొన్నారు. లీగ్ మ్యాచ్‌లు హోరాహోరీగా జరుగుతున్నాయి. టోర్నమెంట్ పరిశీలకులు డాక్టర్ ప్రభాకర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.నరసింహారావు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జె.పద్మా, గుంటూరు ఆర్ఐఒ జుబేర్, జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ డి.కోటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నాయకులు వై.రామస్వామి, డి.నాగేశ్వరరావు, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఎం.అచ్చయ్య, పిఇటిలు అనిల్ దత్తా నాయక్, ఎల్.పిచ్చయ్య పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం - విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి-ఈపూరు

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో పాఠశాల విద్యార్థులు ఐరన్ మాత్రలు మింగి అస్వస్థతకు గురైన సంఘటన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగింది. ఎస్సీ హాస్టల్లో ఉంటూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న చల్లా సతీష్, మక్కెన హనీగురుకు వైద్య సిబ్బంది ఐరన్ మాత్రల అట్టలను ఇచ్చి తరగతి గదిలోని విద్యార్థులకు ఒక్కొక్క ఐరన్ మాత్ర ఇవ్వాలని సూచించి వెళ్ళిపోయారు. అయితే ఆ ఇద్దరు విద్యార్థులు ఐరన్ మాత్రలను అధికంగా వేసుకోవడంతో కొద్దిసేపటికి వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల సిబ్బంది గమనించి వారిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడినుండి నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు.. జిల్లా వైద్యాధికార్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించేలా చూడాలన్నారు.

పనికి వెళ్లకుండానే ఉపాధి హామీ కూలి

ప్రజాశక్తి-ఈపూరు : పనికి వెళ్లని వారికి మస్టర్లు వేసి వేతనాలు చెల్లిస్తున్నారని ఉపాధి హామీని ఆదాయ వనరుగా చేసుకొని ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం రాజకీయ పోటీ నెలకొందని జెడ్‌పిటిసి తుర్లపాటి చౌదయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఈదర రాధిక అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. జెడ్‌పిటిసి మాట్లాడుతూ డ్వాక్రా రుణాల్లో యానిమేటర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారి అన్నారు. రైతులకు ఎరువులను సకాలంలో అందేలా చూడాలన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు వారు చేపడుతున్న పనులను వివరించారు. ఎంపిడిఒ కె.ప్రభాకరరావు, తహశీల్దార్ ఎ.నళిని, వైస్ ఎంపిపి జి.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రక్తదానం ప్రాణ దానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఏడాదికి 2 నుండి 3 సార్లు రక్తదానం చేయాలని ఎఎం.రెడ్డి స్మారక విద్యా సంస్థల సెక్రటరీ - కరస్పాండెంట్ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని తమ కాలేజీలో విద్యార్థులు 100 మందికి పైగా శుక్రవారం రక్తదానం చేశారు. విద్యార్థులు రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావడంపై హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తం కృత్రిమంగా తయారు చేసేందుకు సాధ్యపడదని, ఆపత్కాల సమయంలో రక్తం ఎందరో ప్రాణాలను నిలుపుతుందని అన్నారు. రక్తదానం వల్ల దాత శరీరంలో నూతన రక్తకణాలు సమృద్ధిగా అభివృద్ధి చెందుతాయని, ఇది ఆరోగ్యకమరని చెప్పారు. శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించిన రెడ్‌క్రాస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ భూషణ్‌రావు, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు

పెట్లూరివారిపాలెంలో ఎఎం రెడ్డి స్మారక ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలలను నెలకొల్పిన శాంతి శ్రీనివాసరెడ్డి రెండు దశాబ్దాలకు పైగా సామాజిక సేవలు చేస్తున్నారు. పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, పేదలు మరణిస్తే అంత్యక్రియలకు ఆర్థిక సాయం, పరిమిత సంఖ్యలో పేద విద్యార్థులకు ఉచిత విద్య వంటి కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. పలు దినోత్సవాలు, ప్రత్యేక సందర్భాల్లో అవగాహన ర్యాలీలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్, ఎయిడ్స్, టిబి వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం, చలి కాలంలో నిరాశ్రయులకు, అనాథలకు, వద్ధాశ్రమాల్లో దుప్పట్లు పంపిణీ తదితర కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ విజిలెన్స్ అధికారులు

విద్యుత్ శాఖ తనిఖీలు - రూ.7.39 లక్షల అపరాధ రుసుం

ప్రజాశక్తి-ఈపూరు

విద్యుత్ వినియోగంలో అక్రమాలపై మండలంలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై రూ.7.39 లక్షల అపరాధ రుసుం విధించినట్లు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సిహెచ్ రాంబట్లు తెలిపారు. అధికారులు 43 బృందాలుగా ఏర్పడి ఇనిమెళ్ల, అంగలూరు, చిట్టాపురం, కె.ఉప్పరపాలెం, శ్రీనగర్, వడ్డెంగుంట ప్రాంతాల్లో 2,740 సర్వీసులు తనిఖీ చేశారు. మీటర్ లేకుండా నేరుగా విద్యుత్ వాడుతున్న 40 మందికి రూ.1.03 లక్షలు, మీటరు ఉన్నప్పటికీ అక్రమముగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న 10 మందికి రూ.3.05 లక్షలు, అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరీలో విద్యుత్ వాడుతున్న ముగ్గురికి రూ.0.14 లక్షలు, అనుమతించిన లోడుకంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 82 మందికి రూ.3.17 లక్షలు అపరాధ రుసుం విధించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డిపిఇ సిహెచ్ వెంకటేశ్వరరావు, డిఇఇలు ఎన్.మల్లికార్జున ప్రసాద్, బి.వెంకటేశ్వరరెడ్డి, ఏఇలు కె.కోటేశ్వరరావు, ఎ.చంద్రశేఖర్, ఎస్.గాంధీబాబు పాల్గొన్నారు.

కందిమళ్ల హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గతంలో మెరుగైన వైద్యం కోసం గుంటూరు, విజయవాడ, హైదారాబాద్ వెళ్లే పరిస్థితి ఇటీవల తగ్గిందని, అన్ని సదుపాయాలతో కూడిన, మెరుగైన వైద్య సేవలు చిలకలూరిపేటలోనే అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కందిమళ్ల హాస్పిటల్స్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. నాణ్యతతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందించడానికి అధునాతన సౌకర్యాలతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారని డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరిని అభినందించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, జి.కోటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రఫాని ప్రారంభించారు.

రేపు నియోజకవర్గ స్థాయి అండర్-15 చెస్ టోర్నీ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ : వాసవి క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఆదివారం మాచర్ల నియోజకవర్గ స్థాయి అండర్-7 నుండి 15 వరకు చెస్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు ఓ.చెన్నకేశవరావు, కె.కిరణ్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డులో గల కోదండ రామాలయంలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, పోటీల్లో పాల్గొనే వారు సొంత బోర్డు తెచ్చుకోవాలని, ఎంట్రీ ఫీజ్ రూ.100 నిర్ణయించామని తెలిపారు. ప్రతి కేటగిరిలో విజేతలకు ట్రోఫీలు ఇవ్వటంతోపాటు మొదటి 10 స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు ఇస్తామని, మరింత సమాచారం కోసం 9390059759, 9849065882 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పొలాల్లో కొంగల రెక్కల చప్పుళ్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతు నేస్తాలైన కొంగలు పొలాల్లో సందడి చేస్తున్నాయి. ప్రస్తుతం రబీ సాగుకు ఉపక్రమించిన రైతులు పొలాల్లో విత్తనం వేసేందుకు దుక్కులు దున్నిస్తున్నారు. దీంతో కొంగలు గుంపులుగా వచ్చి చేరుతున్నాయి. గొర్రు వెనకే వాలుతూ తమకు ఆహారమైన పురుగుల కోసం అన్వేషిస్తున్నాయి. నరసరావుపేట మండలం ఇక్కుర్రు, మునమాక గ్రామ సమీపంలోని పొలాల్లో శుక్రవారం కనిపించిన ఈ దృశ్యాన్ని ప్రజాశక్తి కెమెరాలో బంధించింది.

పేదలకు ఇళ్లకు పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చాక నిత్యావసరాల ధరలు, డీజిల్, పెట్రోలు విపరీతంగా పెరిగిపోయాయని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ తెలిపారు. శుక్రవారం పెదకాకాని తహశీల్దార్ కార్యాలయం కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే లాగా, కార్మికులకు నష్టం కలిగించే లాగా కార్మిక చట్టాల్లో మార్పు చేశారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ చేయటం ఎల్ ఐ సి పోస్టల్ రైల్వే లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు చేయడం వలన నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రయత్నం చేస్తుందని పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేయటం ఉపసమరించుకోవాలని విద్యుత్ బిల్లులు భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ కన్వీనర్ నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు సుందరయ్య కాలనీ స్వర్ణపురి కాలనీ ఎన్టీఆర్ కాలనీ వడ్డెర కాలనీ శ్రీ లక్ష్మీ దుర్గ కాలనీలలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని పేదలకు గతంలో రాజధానిలో పట్టాలు ఇస్తామని మోసం చేశారని పెదకాకాని మండలం గ్రామాలలో ఏ గ్రామంలో అయితే నివాసం ఉంటున్నారో ఆ గ్రామంలోని పట్టాలు ఇవ్వాలని రోడ్లు డ్రైనేజీ తాగునీరు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బురదగుంట సాంబయ్య కే సత్యనారాయణ ఉల్లంగుల శివయ్య కె రాఘవయ్య జెట్టి రాజలక్ష్మి పూర్ణ కంటి నాగమణి ఏ నాగేశ్వరావు ఆర్ వెంకటరమణ కే సాంబశివరావు షేక్ హసీనా తదితరులు పాల్గొన్నారు ధర్నా అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు తాసిల్దార్ మాట్లాడుతూ పెండింగ్ లేని భూములకు పట్టాలిస్తాం అని హామీ ఇచ్చారు.

ధర్నాలో పాల్గొన్న వై నేతాజీ

11వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 11 రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ మాట్లాడుతూ యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ చొరవతీసుకొని సమస్య పరిష్కారానికి వచ్చి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తమ ఆందోళన కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగేశ్వరరావు, ఆశీర్వాదం, బి అంకయ్య, సుబ్బారావు, శారదా, ఇమాంబి, సాంబయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించకుంటే సమ్మెలోకి..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్లో ఐల ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. మంగళగిరి సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆటోనగర్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. యూనియన్ నాయకురాలు కే నాంచారమ్మ అధ్యక్షతన సమావేశంలో చంగయ్య మాట్లాడుతు గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలు రూ. 10,500 మాత్రమే నెలకు ఇస్తున్నారని అన్నారు. అవి కూడా సక్రమంగా చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు. 16వ తేదీ లోపు వేతనాలు చెల్లించకపోతే 18 తేదీ నుండి సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని 18 మందితో, అధ్యక్ష, కార్యదర్శులుగా కె నాంచారమ్మ, మేడ రామయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

నైట్‌హాల్ట్ సర్వీసును పునఃప్రారంభించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కొవ్వూరు మండలం జువ్వలపాలెం గ్రామానికి నైట్ హాల్ట్ బస్సును పునఃప్రారంభించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు శుక్రువారం తెనాలి ఆర్టిసి డిపో పర్యవేక్షకులుకు వినతి పత్రం అందజేశారు. తెనాలి నుంచి జువ్వలపాలెంకు ప్రతిరోజు మూడు ట్రిప్పులు ఈ బస్సు తిరిగేదని, రెండేళ్లుగా నైట్ హాల్ట్ సర్వీసును రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని రైతు సంఘం నాయకులు వి వెంకటరామయ్య అన్నారు. గతంలో జువ్వలపాలెంలో ఉదయం 04:15 బయలుదేరి తెనాలి నుంచి మద్రాసు వెళ్లే పినాకిని ట్రైన్‌కు లింకుగా సౌకర్యంగా ఉండేదన్నారు. వేకువజామున వెల్లటూరు వెళ్లే ప్రయాణికులకు, సుదూర ప్రాంతాలకు చేరుకునేవారికి నైట్ హాల్ట్ సర్వీసు ఉపయోగంగా ఉండేదని రైతు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో జువ్వలపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

డిఎస్‌సి కోచింగ్ స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతిభావంతులైన పేద షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ డిఎస్‌సి శిక్షణకు జ్ఞానభూమి వెబ్‌పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లాలో ఎంపిక చేసిన ఇంజినీరింగ్ కళాశాలల్లో అక్టోబర్ 10న సాంఘిక సంక్షేమ నిర్వహించ తలపెట్టిన స్క్రీనింగ్ టెస్ట్ ఎమ్మెల్సీ ఎన్నికల మోడల్ ప్రవర్తనా నియమావళి అనుసరించి వాయిదా వేసినట్లు ఎస్సీ వెల్ఫేర్ ఉపసంచాలకులు డి.మధుసూదనరావు తెలియజేశారు.

నీటి పన్నులు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో బకాయి ఉన్న నీటి మీటర్ల చార్జీలు వెంటనే పూర్తిగా చెల్లించాలని, లేనిచో ట్యాప్ కనెక్షన్లు తొలగించటానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్‌తో కలిసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో నీటి మీటర్ల చార్జీలు, ఆస్తి, ఖాళీ స్థల పన్ను వసూళ్ల వేగవంతంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వారీగా నీటి మీటర్ల బకాయిలపై సమీక్షించి, లక్షల్లో బకాయిలు ఉండుట గమనించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిల వసూళ్లకు ప్రత్యేక బృందాల ద్వారా 3 రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వసూళ్లు వేగవంతం చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థకు బకాయిలు ఉన్న గృహ యజమానులు 60 రోజుల్లో చెల్లించాలని, లేనిచో కుళాయి తొలగింపు చేపడతామన్నారు. అనధికార కుళాయిలను గుర్తించామని, వాటిని వెంటనే తొలగించడానికి ఏఈల వారీగా చర్యలు తీసుకుంటామన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు ఉచిత కుళాయిల కోసం స్థానిక వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వార్డు సచివాలయాల వారీగా ప్రతి అసెస్మెంట్‌ని తనిఖీ చేసి, అండర్, అన్ అసెస్మెంట్లను గుర్తించి, తదుపరి సమావేశం నాటికి డిమాండ్‌లో పురోగతి ఉండాలన్నారు. రెవెన్యూ వసూళ్లలో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి నగదు పురస్కారాలు అందిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్. ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, రెవెన్యూ అధికారులు రెహమాన్, రవికిరణ్ రెడ్డి, సాదిక్ భాష పాల్గొన్నారు.

నగరాభివృద్ధిలో యూనిడో భాగస్వామ్యం అభినందనీయం : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరాభివృద్ధిలో యునిడో (యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) భాగస్వామ్యం ఎంతో అభినందనీయమని, భవిష్యత్‌లో యూనిడో సహకారంతో నూతన ప్రాజెక్టుల ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు యూనిడో ప్రతినిధులను కోరారు. శుక్రవారం గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి యూనిడో సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ నందపాల్ సింగ్, నేషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దీపికా శ్రీపాద్‌తో కమిషనర్ ఛాంబర్‌లో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలుష్యరహిత నగరంగా గుంటూరు నగరాన్ని మార్చుకోవడంలో యునిడో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫండ్ (జిఈఎఫ్) ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఇప్పటికే సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు, ఈ-ఆటోలకు రూ.10 కోట్ల నిధులు అందించారని తెలిపారు. యునిడో సహకారం వలన రానున్న కాలంలో గుంటూరు నగరం స్వచ్ఛ నగరంగా, కాలుష్యరహిత నగరంగా అభివద్ధి చేసుకోవడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన ప్రాజెక్ట్ లకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

సైబర్ సెక్యూరిటీపై వర్సిటీలో ఉపన్యాసం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళా శాలలో శుక్రవారం సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజర్, సెక్యూరిటీ కన్సల్టెంట్ వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిధిగా మాట్లాడుతు ప్రస్తుత రోజుల్లో సైబర్ సెక్యూరిటీ ఎంతో కీలకమని, ఈ దాడులపై అవగాహన ఉండాలన్నారు. ప్రపంచం మొత్తం సైబర్ సెక్యూరిటీ అంశాలపై చాలా ఆందోళనకర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు . అనంతరం విద్యార్థుల సందేహాలను ఆయన నివృతి చేశారు. అనంతరం ఉపకులపతి ఆచార్య కే. గంగాధర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస వెంకటేశ్వర రెడ్డిని ఆయన అభినందించి సత్కరించారు.

15వ తేదీ వరకూ పోస్టల్ శాఖ క్యాంప్‌లు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలకు సామాజిక ప్రయోజనాలను నగదు బదిలీ పథకం ద్వారా చేరువ చేసేందుకు తపాలా శాఖ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు (ఐపిపిబి) ద్వారా కొత్త ఖాతాలను తెరవడం, ఆధార్ లింకేజిని సులభతరం చేయడానికి నవంబర్ 15 వరకు గుంటూరు డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు గుంటూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఉసర్తి యలమందయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త ఐపిపిబి ఖాతాలను తెరవడం, ఇప్పటికే ఉన్న ఐపిపిబి ఖాతాలకు ఆధార్‌కు లింక్ చేయడం, నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మ్యాపింగ్‌ను సులభతరం చేయడం వంటివి ముఖ్య లక్ష్యాలు అని తెలిపారు. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న 3.32 లక్షల ఖాతాలను మన గుంటూరు పరిధిలో ఉన్న 180 పోస్టఆఫీసుల ద్వారా పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ క్యాంపులను వినియోగించుకోవాలని కోరారు.

వికలాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వికలాంగులకు అన్ని ప్రభుత్వ పథకాలకు యూడిఐడి కార్డు తప్పనిసరి అని అందువల్ల ప్రతి ఒక్కరూ వెంటనేతమ వివరాలతో ఆన్‌లైన్‌లో ఈ కార్డు కోసం దరఖాసుకోవాలని ఈ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ సిహెచ్.సువార్త తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోస్టు ఫోటో, తెల్లకాగితంపై సంతకం తో కూడిన పత్రాలను ఆన్‌లైన్‌లో స్వావలంభన్ కార్డు.జివోవి. ఇన్ లో అప్‌లోడ్ చేయాలన్నారు. నమోదు చేసుకున్న తరువాత ఎకనాలెడ్జ్ మెంట్ వస్తుందని 10 రోజుల తరువాత యూడిఐడి కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

ఐటీ కంపెనీని ప్రారంభిస్తున్న తమ్మిరెడ్డి శివశంకర్

మంగళగిరిలో ఐటీ కంపెనీ ప్రారంభం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల ఐటీ పార్కు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వై ఎం ఎన్ ఎన్ టెలి ఇన్ ప్రో సర్వీసెస్ ఐటీ కంపెనీ శుక్రవారం ఏపీ ఎంఎస్ ఎంఈ డిసి చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మంగళగిరి నియోజవర్గం టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపల్ తదితరులు

జిల్లా జట్టుకు టిజెపిఎస్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడల జిల్లా జట్టుకు టిజెపిఎస్ కాలేజి విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి తెలిపారు. ఇంటర్ యంపిసి మొదటి సంవత్సరం విద్యార్థి కె. రాకేష్ వాలీబాల్, జె.విల్‌స్మిత్ ఫుట్ బాల్ జట్టుకు ఎంపికయ్యారన్నారు.ఇటీవల తెనాలి జెయంజె కళాశాలలో నిర్వహించిన ఎంపికలో అండర్ 19 విభాగంలో వీరు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ చూపి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్.శివాజి వైస్.ప్రిన్సిపాల్ భానుమురళి, డాక్టర్. జెవి. సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

వర్సిటీలో ఘనంగా ఉర్దూ దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఉర్దూ కవి, తత్వవేత్త అల్లామా ఇగ్బాల్ జయంతిని పురస్కరించుకొని ఉర్దూ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ వేడుకలకు విభాగం సమన్వయకర్త డాక్టర్ షాబాజ్ అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న గుంటూరు తూర్పు శాసనసభ్యులు నజీర్ అహ్మద్ మాట్లాడుతు ఉర్దూ దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాషకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచంలో ఉర్దూ భాష మాట్లాడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఉర్దూ భాష పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకొని ప్రపంచ దేశాల్లో ఉపాధి పొందాలని సూచించారు. ఉప కులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ ఉర్దూ విభాగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉర్దూ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విద్యార్థులకు శాసనసభ్యులు నజీర్ అహ్మద్,

బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె . రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, విభాగం అధ్యాపకులు డాక్టర్ ఫౌజియా, డాక్టర్ షబ్బీర్ భాష, నళిని పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతి శివారులో కోండిపందేల స్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ముగ్గర్ని అదుపులోకి తీసుకుఇ వారి వద్ద రూ.లక్షా 2,200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.రాజశేఖర్ తెలిపారు. రెండు పందెం కోళ్లతోపాటు 20 కత్తులను స్వాధీనం చేసుకున్నామని పట్టుబడ్డ వారిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- మాచర్ల

శంకర కంటి ఆసుపత్రి, ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని జెండాచెట్టు సెంటర్ వద్ద గల ముస్లిమ్ షాదీఖానాలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారు. కంటి, చెవి, ముక్కు, గొంతు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్యపరీక్షలు చేస్తారని, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని నిర్వాహకులు తెలిపారు. 18 ఏళ్లలోపు పిల్లలకు సాధారణ కంటి సమస్యలు, మెల్లకన్ను, శుక్లము, నల్లగుడ్డ సమస్యలున్న వారికి వైద్య సేవలు అందిస్తామన్నారు. చెవిలో చీము కారుట, చెవినొప్పి, వినికిడి లోపం, తల తిరుగట, సైనస్ సమస్యలు, ముక్కు ఎలర్జి, ముక్కు నుంచి రక్తం కారుట, గొంతు టాన్సిల్స్, గొంతు నొప్పి, మంట, గురక సమస్యలు, థైరాయిడ్ సమస్యలు ఉన్న వారికి ప్రముఖ ఎండోస్కోపిక్ సర్జన్ డాక్టర్ షేక్ వశీం మీరా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చేవారు రేషన్‌కార్డు, ఓటరు కార్డు, అధార్ కార్డుల జిరాక్స్ కాపీలతో పాటు తప్పని సరిగా సెల్ ఫోన్ నంబరు తెచ్చుకోవాలని వివరాల కోసం 9885578652, 8019363039 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు రేపటిలోగా దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్‌లోగల స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఆదివారం నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి శుక్రవారం తెలిపారు. శిక్షణ కోసం ఇప్పటికే కొన్ని ధరఖాస్తు అందాయని, మరికొన్ని ఖాళీలు ఉన్నాయని చెప్పారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ కోర్సులో చేరదలుచుకున్నవారు బయోడేటా ఫామ్స్‌తో ఆదివారం ఉదయం ఏడు గంటలకు హాజరు కావాలన్నారు. కంప్యూటర్ బేసిక్స్‌పై ఇస్తున్న శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 తరగతి పాస్, ఫెయిల్ అయిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

గృహ నిర్మాణ శాఖ ఎఇకి శుభాకాంక్షలు

ప్రజాశక్తి- మాచర్ల

నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాచర్ల హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాసును నియోజకవర్గ మెస్సీయ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు శుక్రవారం కలిసి సత్కరించారు. వీరిలో ఎ.జోసఫ్, పి.మరియదాసు, పి.ప్రవీణ్‌కుమార్, కె.యాకోబు, పి.సునీల్, ఇస్మాయేలు, వెంకయ్య, ప్రసాదరావు, వర్కింగ్ ఇన్స్‌పెక్టర్ కిన్నెర తేజ, టి.అంజి ఉన్నారు.

రికార్డులు, యాప్‌లతో సతమతం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలిసీ తెలియని చిన్నారుల అల్లరిని తల్లిస్థానంలో ఉండి భరిస్తూ.. వారి అక్షరాలతోపాటు క్రమశిక్షణ నేర్పుతూ ఎంతో ఓర్పుగా నేర్పుగా పనిచేసే అంగన్వాడీలపై ప్రభుత్వాలు అదనపు బాధ్యతలనూ మోపుతున్నాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీతోపాటు వివిధ రకాల సమావేశాలు, అవగాహన కార్యక్రమాలతో నిత్యం ఏదో ఒక పనితో సతమతమయ్యే వారికి యాప్‌లు, రికార్డులూ అంటూ అలవికాని పనిని అప్పగిస్తున్నారు.

మండలంలో 150కుపైగా అంగన్వాడీ కేంద్రాలున్నాయి. నియోజకవర్గంలో అయితే ఈ సంఖ్య 500 వరకు ఉంటుంది. ప్రతికేంరదంలోనూ ఒక టీచర్, ఒక ఆయ పనిచేస్తుంటారు. అంగన్వాడీ టీచర్ కేంద్రం నిర్వహణకు సంబంధించి 15 రికార్డులను రాయాల్సి ఉంటుంది. దీంతోపాటు యాప్‌లలోనూ వివరాలు నమోదు చేయాలి. ఇది వీరికి తలకు మించిన భారమవుతోంది. పలువురు అంగన్వాడీలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం చిన్నారులు, గర్భిణులు, బాలితల ఆరోగ్య వివరాలను పోషణ్ యాప్‌లో ప్రతిరోజూ నమోదు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన బాల సంజీవిని యాప్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టికాహార వివరాలు నమోదు

చేయాలి. ప్రతిరోజూ మరుగుదొడ్ల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాలి. ప్రీస్కూల్ నిర్వహణ ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. వీటితో పాటు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల, గర్భిణుల, బాలింతల ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు నమోదు చేయాలి. పిల్లల టీకా రికార్డులు, గృహ సందర్శన రికార్డులు నమోదు చేయాలి. ప్రతినెలా ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం చేయాలి. పిల్లల ఎత్తు, బరువు రికార్డులు, బాలింతలు, గర్భిణుల టేక్ హోం రేషన్ రికార్డులు, ఇలా 15 రకాల రికార్డులను తయారు చేయడతోపాటు వాటిని మోసుకుంటూ మీటింగులకు వెళ్లాలి. ఈ నేపథ్యంలో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పనిభారం తగ్గించాలని అంగన్వాడీలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులపై ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండల పరిధిలోని బొప్పూడి, మద్దిరాల, లింగంగుంట్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, శుక్రవారం పరిశీలించారు. బొప్పూడిలో గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. సిబ్బంది, వారి విధులపై పూర్తి స్థాయి అజమాయిషీ స్థానిక అధికారులకు లేకపోవడం వల్ల వ్యవస్థలో జరుగుతున్న లోటుపాట్లను కమిషనర్ కృష్ణతేజకు ఎమ్మెల్యే వివరించారు. మద్దిరాలలోని జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటారు. గ్రామాల్లో తోటల పెంపకానికి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను రైతులకు వివరించి ఉద్యాన పంటలు సాగుకు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

లింగంగుంట్లలో తాగునీటి చెరువును పరిశీలించి, సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ టి.రాజారమేష్, టిడిపి మండల అధ్యక్షులు జె.మధన్ మోహన్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పొగ బెడదపై విద్యార్థినుల ఆందోళన

ప్రజాశక్తి - దాచేపల్లి

నారాయణపురంలో వికాస్ జూనియర్ కళాశాల ప్రహరీకి ఆనుకొని ఉన్న గేదేల ఫారం నుండి వెలువడే పొగ వల్ల ఉపిరాడటం లేదని విద్యార్థినులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. గేదెలకు దోమల నుండి ఉపశమనం కోసం రోజు సాయంత్రం 5.30 నుండి 6 గంటల సమయంలో పొగ వేస్తారని, ఆ పొగంతా కళాశాలను కమ్మేసి తమకు ఉపిరాడటం లేదని, అనారోగ్య సమస్యలు సైతం తలెత్తుతున్నాయని విధ్యార్థినులు వాపోయారు. దీనిపై గేదల ఫారం యాజమానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోపోగా 'మా స్థలం మా ఇష్టం' అంటున్నారని చెబుతున్నారు. ఈ సమస్యకు అధికారులే పరిష్కారం చూపాలని కోరుతున్నారు. 30 ఏళ్లుగా కాలేజీని నిర్వహిస్తున్నామని, గేదెల ఫారాన్ని రెండేళ్ల కిందట ఏర్పాటు చేశారని, సుమారు నెల రోజుల నుండి పొగ సమస్య వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావు వివరించారు.

నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి- వెల్దుర్తి

సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణనపై శిక్షణా మండల కేంద్రమైన వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణిచ్చారు. ఎంపీడీవో మాట్లాడుతూ నైపుణ్య గణన సర్వేలో 15 ఏళ్ల నుండి 59 మధ్య వయసు గల వారికి వివరాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో స్కిల్ సేనన్స్ కో-ఆర్డినేటర్ కిరణ్ నాయక్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం శిక్షణిచ్చారు. నైపుణ్య శిక్షణాధికారి షేక్ రసూల్ మొబైల్ ఫోన్లో అప్లికేషన్లపై వివరించారు. ఎంపిడిఒ పి.రామకృష్ణ, స్కిల్ సెన్సెస్ కో-ఆర్డినేటర్ పి.శ్రీకాంత్, ఈవోపిఆర్‌డి గుప్తా పాల్గొన్నారు.

సత్యసాయి విద్యా విహార్‌కు అక్రిడిటేషన్ సర్టిఫికెట్

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

సత్యసాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ స్కూల్స్ నుండి మాచర్ల పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యా విహార్ 'ఎ' గ్రేడ్‌తో అక్రిడిటేషన్ సర్టిఫికెట్ పొందినట్లు సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్, సత్యసాయి సేవాసమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం వై.రమాదేవి శుక్రవారం తెలిపారు. రెండు నెలల క్రితం సత్యసాయి నేషనల్ కౌన్సిల్ నుంచి ప్రతినిధులు వచ్చారని, పాఠశాలో విద్యార్థులుకు అందిస్తున్న విద్య, విద్యార్థుల క్షమశిక్షణ, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిశుభ్రత తదితర వాటిని పరిశీలించి పాఠశాలకు అక్రిడిటేషన్ సర్టిఫికెట్‌ను అందించాలని తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నామని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

వర్ధంతి సందర్భంగా మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివకుమారుడు వెంకటేష్ 7 వర్ధంతిని శుక్రవారం స్థానిక ఎన్ఆర్‌టి.సెంటర్ వద్ద నిర్వహించారు. అన్నదానంతోపాటు మొక్కలు పంపిణీ చేశారు.

మాచర్ల నుండి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి- మాచర్ల : మాచర్ల ఆర్టీసీ డిపో నుండి ప్రతి పౌర్ణమి రోజున అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు మాచర్ల డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శుక్రవారం తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు అరుణాచలంలోని అరుణాచలేశ్వరాలయం, శ్రీకాళహస్తి, కాణిపాకం వరసిద్ధి వినాయకుని గుడి, శ్రీపురం అమ్మవారి దేవాలయాలకు యాత్రికులను తీసుకుపోతుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన మాచర్ల బస్సు స్టాండ్ నుంచి రాత్రి 7 గంటలకు బస్సు బయలు దేరి 14 వ తేదీ శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్‌కు వెళుతుందని, 15వ తేదీ అనుణాచలం గిరప్రదక్షణ, అరుణాచలేశ్వరాలయంకు చేరుకొని 16వ తేదీ ఉదయం 7 గంటటకు మాచర్లకు చేరుకుంటుందని వివరించారు. ఒక్కొక్కరికి పోను,రాను టికెట్ ధర రూ.2750లని, ఈ అవకాశాన్ని మాచర్ల పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 7382801048, 7382895100, 99592 25432 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సామాన్యుడికి చేరువలో చట్టం

- ఉచితంగా వివాదాల పరిష్కారం
- విస్తరిస్తున్న న్యాయసేవల పరిధి
- నేడు న్యాయసేవాధికార దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

సమాజం, చట్టం రెండూ విడదీయరాని అంశాలు. శాసన నిర్మాణం అమలులోకి వచ్చిన నాటి నుండి ఫలితాలు అంతిమంగా చేరాల్సింది ప్రజలకే. ప్రజాస్వామ్య వ్యవస్థలో సాంఘిన న్యాయంతో పెనువేసుకొని జాతి పురోభివృద్ధి సాధించాలంటే అన్ని వర్గాలకు చెందిన ప్రజల్లో తమ హక్కులు, బాధ్యతల పట్ల సరైన అవగాహన కలిగి ఉండటం అవసరం. మన రాజ్యాంగ లక్షణాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన చట్టాలు, శాసనాలు ఎన్నో ఉన్నాయి. నిరక్షరాస్యత, పేదరికం, ప్రచార లోపం మొదలైన కారణాలతో చాలా మంది ప్రజలకు చట్టాల గురించి, రాజ్యాంగం గురించి అవగాహన లేక చట్ట పరిది లో ఎలా వ్యవహరించాలో, న్యాయస్థానాలను ఎప్పుడు ఎలా ఆశ్రయించాల్లో చట్టం ఉల్లంఘన ద్వారా అన్యాయం జరిగే చట్టబద్ధంగా ఎలా ఎదుర్కొనాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఉన్న హక్కులపై అవగాహన కల్పించటానికే దేశంలో 1987లో న్యాయ సేవాధికార చట్టానికి రూపకల్పన చేశారు. అది 1995 నవంబర్ 9 నుండి అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి ఆ రోజును న్యాయసేవాధికార దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

పెరుగుతున్న అవగాహన..

న్యాయసేవాధికార సంస్థ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో ప్రజలకు న్యాయపరమైన అంశాలపై అవగాహన పెరుగుతుంది. ఇందుకు సుప్రీం కోర్టు నుండి కింది స్థాయి న్యాయస్థానాల వరకూ కమిటీలు ఏర్పాటు చేసి న్యాయసేవలను సామాన్య ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తు న్నారు. ఈ చట్టం అమలుకోసం మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకూ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలను దేశంలో అత్యున్నతమైన సుప్రీం కోర్టు నుండి స్థానిక కోర్టు వరకూ ఆయా న్యాయమూర్తులు పర్యవేక్షిస్తున్నారు. న్యాయమూర్తులు సామాజిక స్పృహ కలిగిన మంచి వ్యక్తులతో కమిటీలు వేసి ప్రజలకు ప్రాథమిక న్యాయమైన అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్‌లు, న్యాయచైతన్య సదస్సులు విరివిగి నిర్వహించటంతో కక్షిదారులు కూడా తమ సమస్యలను లోక్ అదాలత్ ద్వారా సామరస్యపూర్వకంగా కేసులను పరిష్కరించుకున్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే ఆ తీర్పుకు చట్టబద్దత కల్పించారు. ఆతీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం లేదు. మరోవైపు పలు రకాలుగా న్యాయసహాయం దొరకక ఇబ్బంది పడుతున్న వివిధ వర్గాల వారికి, ఆర్థిక స్థోమత లేని వారికి ఈ చట్టం ద్వారా ఉచితంగా న్యాయసహాయం అందిస్తున్నారు. ఈ చట్టాన్ని ఉపయోగించుకున్న వారు కోర్టు ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. వీటితోపాటు సమస్యలను ముందస్తుగా పరిశీలించి ప్రీలిటిగేషన్ ద్వారా కేసులను రాజీ మార్గంలో పరిష్కరించటంతో న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుంది. జిల్లా స్థాయిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛైర్మన్‌గా, సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శిగా జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ విధులు నిర్వహిస్తుంది. మండల స్థాయి నుంచి అన్ని కోర్టుల పరిధిలో ఉచిత న్యాయసంస్థలు పని చేస్తు న్నాయి.

విస్తరిస్తున్న పరిధి..

న్యాయసేవాధికార సంస్థ పరిధిలోకి ఇప్పటికే రెవెన్యూ శాఖకు చెందిన కేసులు, భూవివాదాలు, వినియోగ దారులకు చెందిన కేసులు సర్వీసు, ట్రాఫిక్, పారిశ్రామిక, అటవీశాఖ టెలిఫోన్, మున్సిపల్ కార్పొరేషన్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మైనింగ్ కేసులు, బీమా సంబంధమైన కేసులు ఈచట్ట పరిధిలోకి తీసుకొచ్చారు. ఇప్పటికే ఆర్‌డిఒ ఆఫీసుల్లో వయోవృద్ధుల కేసులు పరిష్కరించటానికి, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల సహాయం నిమిత్తం లీగల్ ఎయిడ్ క్లినిక్స్‌ను ఏర్పాటు చేయట ంతో పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్యపాత్ర పోషిస్తుంది.

జిల్లా కోర్టులో న్యాయసేవాధికార దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి

న్యాయసేవాధికార దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డిఎల్‌ఎస్‌ఎ ఛైర్మన్ వైవిఎస్‌బిజి పార్థసారధి పాల్గొని మాట్లాడుతూ ప్రజల్లో న్యాయ సేవాధికార సంస్థ సేవల గురించి అవగాహన కల్పించాలని కోరారు. న్యాయసేవాధికార కార్యదర్శి టి.లీలావతి ఈ సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలు, పరిష్కరించిన కేసులు తదితర వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో పర్మినెంట్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ పి.వి. రాంబాబు, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి వై.నాగరాజ, మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి సిహెచ్.వెంకట నాగశ్రీనివాసరావు, పోక్సో కోర్టు న్యాయమూర్తి అనిత, ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి స్పందన తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటి తల్లి వనజాక్షికి నాదెండ్ల నివాళి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇటీవల కన్నుమూసిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తల్లి వనజాక్షి చిత్రపటానికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నివాళు లర్పించారు. ఇటీవల తుది శ్వాస విడిచిన ఆలపాటి వనజాక్షి అంత్యక్రియలు ఏలూరు జిల్లా పెదవేగి మండలం లక్ష్మీపురం తమ స్వగ్రామంలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఆలపాటిని ఏలూరు ఇంచార్జి మంత్రి శుక్రవారం తమ స్వగ్రామంలో పరామర్శించారు. ఆయన వెంట మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న తాడిబోయిన రాధిక

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పురపాలక సంఘం పరిధి 32వ వార్డులో మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక శుక్రవారం పర్యటించారు. వార్డులో నెలకున్న అపరిశుభ్ర పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. శానిటేషన్ సిబ్బందికి తగు సూచ నలు చేసి కాల్వలో పేరుకుపోయిన సీల్ట్‌ను క్రేన్ సహాయంతో తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, ఎంహెచ్‌ఒ డాక్టర్ హెలెన్ నిర్మల, అసిస్టెంట్ ఇంజనీరు సునీల్ కుమార్ పాల్గొన్నారు.

12న హైదరాబాద్‌లో నశీర్ ఆహ్మాద్‌కు సాహితీ పురస్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన 'ఆజాద్ హింద్ ఫౌజ్ ముస్లిం పోరాటయోధులు' (484 పుటలు) చరిత్ర గ్రంథానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం "సాహితీ పురస్కారం" ప్రకటిం చింది. ఈ పురస్కారం క్రింద రూ.20,116 నగదు, పురస్కార జ్ఞాపికను హైదరాబాద్, నాంపల్లి లోని విశ్వవిద్యాలయానికి చెందిన నందమూరి తారక రామారావు కళామందిరంలో నవంబరు 12న జరగనున్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో అందజేస్తామని విశ్వవి ద్యాలయం సహాయ సంచాలకులు ఆర్ రామమూర్తి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రధానోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కె.వి. రమణాచారి విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు హాజరు కానున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం సామాజిక తరగతికి చెందిన వీరులు నిర్వహించిన త్యాగమయ సాహసోపేత మహత్తర పాత్రను వివరిస్తూ నశీర్ అహమ్మద్ తెలుగులో 25 పరిశోధ నాత్మక చరిత్ర గ్రంథాలను రాసి వెలువరించారు. ఆయన రాసిన పలు గ్రంథాలు ఆంగ్లం, హిందీ, ఉర్దూ, కన్నడ, తమిళం, గుజరాతీ భాషలో అనువాదమయ్యాయి. నశీర్ అహమ్మద్ ను తెలుగు విశ్వవిద్యాలయం మరోమారు గౌరవించటం పరిశోధనాత్మక చరిత్ర రచనా రంగాన నశీర్ ప్రతిభకు తార్కాణం కాగలదు.

వేజెండ్లలో 'వారధి' పై ప్రజలకు సిఐ అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

మాట్లాడుతున్న సిఐ

ప్రజలకు పోలీసులకు మధ్య మంచి సంబంధాలు ఏర్పరచుకునేందుకు వారధి ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని సి ఐ వై కోటేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వేజెండ్లలో నిర్వహించిన వారధి కార్యక్రమంలో సిఐ మాటాడుతు సాధారణంగా వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు పోలీసులతో ఇంట్రాక్ట్ అవ టానికి కొంతమంది ఇబ్బంది పడే పరిస్థితిలో ఉంటాయని, తమ సమస్యలు చెప్పుకోవటానికి కూడా మాట్లాడే విధానంలో ఇబ్బంది పడుతూ భయపడే వారు కూడా ఉంటారని, అయితే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది పడకూడదని , పోలీసులు జరగా ద్వారా జరగాల్సిన మేలు సేవలు ఫ్రీయాక్సెస్‌లో చేయగలుగుతాం ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడవద్దని అన్నారు. పోలీసులు ప్రజల్లో కలిసిపోతూ స్నేహభావంతో సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సురక్షితమైన సమాజాన్ని నిర్మించడానికి దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో చేబ్రోలు ఎస్సై డి వెంకటకృష్ణ సిబ్బంది ప్రజలుపాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళకు సిఐ సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

లాఠీల కాఠిన్యం వెనక మానవత్వం కూడా ఉన్నదని నిరూపించారు తాడేపల్లి పోలీసులు. వివరాల్లోకెళ్తే..... తాడేపల్లి బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఓ మతిస్థిమితం లేని మహిళ వివస్త్రగా తిరుగుతుందని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజుకు సమాచారం అందింది. రోడ్డు మీద తిరుగుతున్న ప్రజలు మహిళను పట్టించుకున్న పాపాన పోలేదు. విషయం తన దృష్టికి రాగానే సీఐ కళ్యాణ్ రాజు స్పందించారు. స్టేషన్లోని మహిళా కానిస్టేబుల్స్ వెంటనే ఆ ప్రాంతానికి పంపించారు. కొత్త బట్టలు తీసుకొని ఆ మహిళ ధరింప చేశారు. అనంతరం ఆమెను స్థానిక స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయ బాధ్యులకు అప్పగించారు. వెంటనే అక్కడకు వెళ్లి మతిస్థిమితం లేని మహిళను సురక్షిత ప్రాంతానికి తరలించిన మహిళా కానిస్టేబుల్స్ లలిత కుమారి, రమా కుమారి, ఏఎస్ఐ శాంత కుమారులను సిఐ కళ్యాణ్ రాజు అభినందించారు.

ఖాళీ స్థలాలకు పన్ను వేయించుకోండి

నేడు, రేపు అందుబాటులో అధికారులు : కమిషనర్

ప్రజాశక్తి -తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇంటి పన్ను వేయటానికి శని, ఆదివారాలు అధికారులు తాడేపల్లి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఎంటీఎంసీ కమిషనర్ ఆలిం భాష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ స్థలానికి పన్ను వేయించుకునేవారు తమ స్థలానికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజుతోపాటు, పన్ను చెల్లించే చలానాను జతపరిచి, ప్రభుత్వం నిర్ణయించిన పన్ను చెల్లించి రసీదు పొందవలసిందిగా ఆయన కోరారు.

తెనాలిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే సాధారణ విద్యుత్ మరమ్మతులు కారణంగా శనివారం తెనాలి మండలంలో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిసిపిడిసిఎల్ తెనాలి టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం తెలిపారు. తెనాలి పట్టణ, రూరల్, మండల గ్రామాలలో ఉదయం 9 గంట నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారుల సహకరించాలని వినియోగదారులను కోరారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి - తెనాలి రూరల్

పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన షోడా రత్నాచారి, లక్ష్మీ కనకదుర్గ దంపతులు శుక్రవారం కాకాని శ్రీ మేశ్వరస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి రూ. 50 వేలు విరాళం అందించినట్లు కాకాని దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకానికి విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని కొత్తూరులో నిర్మాణంలో ఉన్న చిట్యాల ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ వెంటనే పూర్తి చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం నాయకులు శుక్రవారం తాడేపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. గత ఆరు సంవత్సరాలుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడంతో నత్తనడకన సాగుతుంది. పూర్తిస్థాయి పనులు చేపట్టి కమ్యూనిటీ హాల్ ను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని రజక వృత్తిదారులు కోరుతున్నారు. కాలనీ నిర్మాణం పూర్తయితే వృత్తి దారులందరూ తమ తమ కార్యకలాపా లను నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందని అధికారులకు తెలిపారు. మంత్రి లోకేష్ రజక కమ్యూనిటీ హాల్‌ను తాము పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై వారు స్పందిస్తూ పై వారి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, నాయకులు మోర్ తోట సుబ్బారావు, తాడేపల్లి సాంబశివరావు, తాడేపల్లి మల్లేశ్వరి పాల్గొన్నారు.

వర్సిటీ బిఇడి మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోఆగస్టులో నిర్వహించిన బిఈడి కోర్సుకు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను పరీక్షల నియంత్రణ అధికారి ఏ. శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు 9205 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 6923 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.anu.ac.in నుంచి పొందవచ్చునని పేర్కొన్నారు. ఫలితాలకు సంబంధించి ఎవరైనా రివాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్ కు రూ.1680 చెల్లించి ఈనెల 15వ తేదీ లోగా దరఖాస్తులను ఆయా కళాశాలలకు అందజేయాలని సూచించారు.

ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ : ఎంపి లావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

ప్రతీ ఇంట్లో సౌర విద్యుత్ వినియోగించుకొనే విధంగా వినియోగ దారులను చైతన్యపరచాలని ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులు కోరారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అమలుపై పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్‌తో కలిసి సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా పథకం అమలును సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ మాట్లాడుతూ ఈ పథకంపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని ఆదేశించారు. గృహ నిర్మాణ, టిడ్కో, పంచాయతీరాజ్, మున్సిపాల్టీలు సమన్వయంతో పనిచేసి పథకాన్ని అందరికీ వర్తింపజేయాలని సూచించారు. ముఖ్యంగా గృహనిర్మాణ, టిడ్కో అధికారులు పథక లబ్దిదారులకు అవగాహన కల్పించి, తమ ఇళ్లకు సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకొనేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని, వినియోగదారులను చైతన్యపరచాలన్నారు. నాణ్యమైన పలకలను వినియోగించేలా, నిర్వహణా లోపాలు లేకుండా సేవలను అందించేలా, లబ్దిదారులకు సబ్సిడీ వీలైనంత వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని జెసి సూచించారు. సకా లంలో నాణ్యమైన, నిర్వహణా సేవలను అందించేవిధంగా కాంట్రాక్టర్లను ఆదేశించాలని, సేవల్లో లోపాలు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వినియోగదారులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం, తప్పనిసరిగా నాణ్యమైన సేవలను అందించాలని వెండార్స్‌ను ఆదేశించారు.

నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధి : పెమ్మసాని

ప్రజాశక్తి - తుళ్లూరు

మాట్లాడుతున్న పెమ్మసాని

సహకార పరిశోధన, సృజనాత్మక, నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి పునాది పడుతుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాజధాని అమరావతి లోని విఐటి విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్విజిషన్ సమ్మిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్విజిషన్ సమ్మిట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్విజిషన్ సమ్మిట్ పరిశ్రమ ప్రతినిధులు, అధ్యాపకులు, ఒత్సాహిక పారిశ్రామికవేత్తలను ఒక్కటి చేసి అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారం చూపుతుందని అన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రతిభావంతులను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నామని మంత్రి వివరించారు.విఐటి ఛాన్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ మాట్లాడుతూ, విఐటి విశ్వవిద్యాలయంతో ఒప్పందాలు చేసుకుంటున్న 17 మంది పరిశ్రమల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన, పేటెంట్ పబ్లికేషన్స్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు నిర్మాణాలపై పరిశోధనలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

నిర్మాణ రంగంలో బలమైన దేశ భవిష్యత్‌ను నిర్మించటానికి ఉక్కు నిర్మాణాలపై పరిశోధనలు అవసరం అని హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ మహేంద్రకుమార్ మాధవ్ అన్నారు. శుక్రవారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 'నీడ్ ఫర్ రీసెర్చ్ ఆన్ స్టీల్ స్ట్రక్చర్' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ప్రొఫెసర్ మహేంద్రకుమార్ మాట్లాడుతూ నిర్మాణరంగంలో వివిధ దేశాల్లో టెక్నాలజీ ఆధారంగా అవలంబిస్తున్న నిర్మాణ పద్ధతులను వివరించారు. అలాగే వరదలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు వాటి నుండి రోడ్లు, భవనాలు, వంతెనలు వంటి వివిధ నిర్మాణాలను రక్షించుకోవటానికి చేపట్టాల్సిన చర్యలను తెలియజేశారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో తక్కువ సమయంలో టెక్నాలజీ ఆధారంగా సుస్థిరమైన నిర్మాణాలు చేపట్టంలో సివిల్ ఇంజినీర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. అద్భుత నిర్మాణాల సృష్టి సివిల్ ఇంజినీర్ల మేధాశక్తి అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు.

ప్రొఫెసర్ మహేంద్రకుమార్ మాధవ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సు సస్పెన్షన్

ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేసే మద్యం దుకాణ దారుల లైసెన్సును సస్పెండ్ చేస్తామనిఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసులు తెలిపారు. గుంటూరు లోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బెల్టు షాపులు నిర్వహించ కూడదని, నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. తొలి తప్పుగా రూ.లక్షపూచికత్తుతో బైండోవర్ చేస్తామన్నారు. మద్యం దుకాణం వారే బెల్టు షాపు నిర్వహిస్తే వారి లైసెన్సులు సస్పెండ్ చేస్తామన్నారు. షాపు యజమానికి రూ.5 లక్షల జరిమానా విధిస్తామన్నారు. అలాగే రెండో సారి తిరిగి మళ్లీ పట్టుబడితే శాశ్వతంగా మద్యం దుకాణం లైసెన్సు రద్దు చేస్తామన్నారు. మద్యం దుకాణదారులు ఎవ్వరూ ప్రత్యక్షం, పరోక్షంగా కూడా బెల్టు షాపులు నిర్వహించరాదన్నారు. అలాగే ఎంఆర్‌పికి కన్నా ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి సారి రూ.5 లక్షల జరిమానా విధిస్తామని, రెండో సారి చేస్తే లైసెన్సు రద్దు అవుతుందన్నారు. పల్నాడు జిల్లాల్లో నాటు సారా తయారీ, అమ్మకం, రవాణాపై నిఘా విధించామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గుంటూరు జిల్లాలో నూతన ఎక్సైజ్ పాలసి అమలులోకి వచ్చినప్పటి నుంచి గత నెల 16 నుంచి ఈనెల 7వ తేదీ వరకు నిబంధనలు ఉల్లంఘించిన 20 మందిపై కేసులు నమోదు చేసి 20 మందిని అరెస్టు చేశామని శ్రీనివాసులు తెలిపారు. 19 మంది నుంచి 40.68 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే డిఫెన్సు మద్యం విక్రయంపై మరో కేసు నమోదు చేశామని వీరి వద్ద నుంచి 8.25 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పల్నాడు జిల్లాలో గత నెల 16 నుంచి ఈ నెల 7 వరకు 68కేసులు నమోదు చేసి ఇప్పటి వరకు 57 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. వీరి వద్ద నుంచి 108.64 లీటర్ల లిక్కర్, 7.80 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నామన్నారు.

విజ్ఞాన్స్‌లో యూత్ ఫెస్ట్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులందరూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నసీర్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ కాలేజీల నుంచి పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థులకు స్టోరీ రైటింగ్, చిత్రలేఖనం, డెక్లమేషన్, పొయిట్రీ, గ్రూప్ ఫోక్ డాన్స్, గ్రూప్ ఫోక్ సాంగ్, సోలో ఫోక్ డాన్స్, సోలో ఫోక్ సాంగ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ యువజనోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆట పాటల్లో పాల్గొంటూ ఫిజికల్, మెంటల్ ఫిట్‌నెస్‌ను పెంపొందించు కోవాలన్నారు. విజ్ఞాన్స విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఫిట్‌నెస్ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అన్నారు. విద్యార్థులందరకీ చిన్న వయసు నుంచే ఫిజికల్ ఫిట్‌నెస్ కు ప్రాధాన్య తనిచ్చి స్పోర్ట్స్, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వంటి కార్యక్ర మాల్లో పాల్గొనేలా చూడా లన్నారు. అనంతరం పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు ఎంపికైనట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు, స్టెప్ సీఈవో టీ.విజయలక్ష్మి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో వేగంగా మార్పులు

చిలకలూరిపేటకు మళ్లీ రజిని - తాడికొండకు డైమండ్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపిలో భారీ మార్పులు జరుగుతున్నాయి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా ఉన్న మాజీ మంత్రి విడదల రజనిని తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్తగా నియ మించారు. అలాగే తాడికొండ సమన్వయకర్తగా ఉన్న మాజీ మంత్రి మేకతోటి సుచరిత రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్య సమస్యల వల్ల ఆమె రాజ కీయాల నుంచి తప్పుకుంటున్నట్టు తెలిసింది. అయితే ఆమె భర్త మేకతోటి దయాసాగర్ గత కొద్దిరోజులుగా పార్టీలో పనిచేస్తున్నా ఆయనకు ప్రాధాన్యత ఇవ్వకుండా తాడికొండ సమన్వయకర్తగా గుంటూరు నగర వైసిపి అధ్యక్షులు వనమా బాల వజ్రబాబు (డైమండ్‌బాబు)ను నియమించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు. ఈ స్థానం కోసం ముగ్గురు పోటీ పడుతున్నారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మరో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పేర్లను పరిశీలిస్తున్నారు. అయితే టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితుడుగా ఉండి అరెస్టు అయి జైలులో ఉన్న విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య పేరును కూడా గుంటూరు పశ్చిమకు పరిశీలిస్తున్నట్టు తెలిసింది. అప్పిరెడ్డికి లేదా అతని అనుచరుడికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అప్పగిస్తారని చెబుతున్నారు. గుంటూరు పశ్చిమ నుంచి బిసి లేదా ఆర్యవైశ్యులకు అవకాశం ఇవ్వాలని యోచిస్తున్నారు.

సెయింట్ ఆన్స్‌లో సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ విమల

గోరంట్లలోని సెయింట్ ఆన్స మహిళా కాలేజిలో యుజి, పిజి విద్యార్థినులకు 'పరాధ్యాన నియంత్రణ-విలువలతో కూడిన జీవితం' అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య అధ్యక్షత వహించారు. సైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ టి.డి విమల మాట్లాడుతూ విద్యార్థినులు విలువలతో కూడిన జీవితంలో పయనించాలని, నైతిక విలువలు పాటిస్తూ, సమాజంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పరాధ్యానాన్ని నియంత్రిస్తూ, ఉన్నతమైన విలువలను కాపాడుకుంటూ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, బి.జాయిస్, జి.రాధిక, పి.నరసింహారావు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

సుమేధాలో ఫ్యాన్సీడ్రస్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఎన్‌జిజి కాలనీలోని సుమేధా హైస్కూల్లో బాలోత్సవ్-7లో భాగంగా శుక్రవారం ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో భాగంగా చిన్నారులు జాన్సీలక్ష్మీభాయ్, అల్లూరి సీతారామరాజు, డాక్టర్, ఛత్రపతి శివాజీ, తెలుగు అమ్మాయి, టీచర్, కేరళకుట్టి, శివుడు రకరకాల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ డ్రస్‌లతో హాజరైన చిన్నారులు